Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, ఆగస్టు 27, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో శివరాజ్ సింగ్ చౌహాన్



న్యూఢిల్లీ : బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుని ఎంపికకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. ఈ పదవికి తగిన నేత ఎంపిక కోసం అధిష్ఠానం కొన్నాళ్లుగా కసరత్తు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా ఆర్ఎస్ఎస్ తో బీజేపీ అగ్రనాయకత్వం సంప్రదింపులు జరిపిందని సమాచారం. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవికి శివరాజ్ సింగ్ చౌహాన్ తో పాటు ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల తరువాత అధ్యక్షుని ఎంపిక జరగనుంది.

# ఈ నెల 29న కేబినెట్ సమావేశం

### కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్టును ఆమోదం?

### బిసి రిజర్వేషన్లు, సర్పంచ్ ఎన్నికలు తదితర అంశాలపై చర్చ



హైదరాబాద్,ఆగస్ట్26 : సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 29వ తేదీన సచివాలయంలోని 6వ అంతస్తులో మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరుగనుంది. అయితే, అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో కేబినెట్ భేటీలో చర్చించాల్సిన పలు అంశాలపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ప్రభుత్వ కార్యదర్శులు అజెండా అంశాలను సాధారణ పరిపాలన విభాగానికి (జిఏడి)కి పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ రామకృష్ణ రావు మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. కేబినెట్‌లో ప్రధాన అజెండాగా జస్టిస్ చంద్రఘోష్ ఆధ్వర్యంలోని కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్టును

(మిగతా 2వ పేజీలో)

## నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ఠ



హైదరాబాద్,ఆగస్ట్26 : గణేశ్ ఉత్సవాల్లో ఖైరతాబాద్ గణేశుడికి ఏటా ఆదరన పెరుగుతోంది. ప్రతిరోజూ లక్ష నుంచి రెండు లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి వద్దకు వస్తుంటారు. ఇక వారాంతపు రోజులైన శని, ఆదివారాల్లో ఈ సంఖ్య 3 నుంచి 5 లక్షల వరకు ఉంటుంది. ఈసారి ఇంతకు మించి భక్తులు వస్తారనే అంచనాల నేపథ్యంలో ఖైరతాబాద్ గణపతి వద్ద పోలీసులు ఎప్పుడూ లేనంత బందోబస్తును నిర్వహించనున్నారు. ఈ విషయమై సైఫాబాద్ ఏసీపీ ఆర్. సంజయ్‌కుమార్ వివరాలను మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. ఇక్కడ ఆరుగురు డీఎస్పీలు, 23 మంది ఇన్‌స్పెక్టర్లు, 52 మంది ఎస్ఐలు, 150 మంది కానిస్టేబుళ్లు, 50 మంది మహిళా కానిస్టేబుళ్లు, 22 ప్లటూన్ల సిబ్బందిని వినయోగిస్తున్నట్లు- తెలిపారు. ప్రతి రోజూ తరచుగా డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేస్తాయని, 60 సీసీ కెమెరాల ద్వారా భక్తుల భద్రతను సమీక్షిస్తామని తెలిపారు. అన్ని మార్గాల్లో

(మిగతా 2వ పేజీలో)



## భారత ఎగుమతులపై 50% సుంకాలు

### నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు

### సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ

వాషింగ్టన్,ఆగస్ట్26 : భారతీయ ఎగుమ తులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే..

(మిగతా 2వ పేజీలో)

# దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా?

- కాంగ్రెసోళ్లు కన్పిస్తే రాళ్లతో కొట్టేంత కోపంతో ప్రజలున్నారు
- ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్
- కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నారు
- వార్డు సభ్యుడిగా కూడా గెలవలేని మహేశ్ గౌడ్ కు దొంగ ఓట్ల గురించి ఏం తెలుసు?
- దొంగ ఓట్లతో గెలిచాననడమంటే కరీంనగర్ ప్రజలను అవమానించినట్లే
- పీసీసీ అధ్యక్షుడిపై,కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, ఆగస్టు 26(వాయిస్ టుడే)**

దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారంటూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టండి.ఆ దొంగ ఓట్లను తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల్లో వెళ్లండి. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. దీనికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమా?"అంటూ సవాల్ విసిరారు. పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలిపిస్తే దొంగ ఓట్లంటూ కరీంనగర్ ప్రజలను కాంగ్రెస్ అవమానిస్తోందని మండిపడ్డారు. ఈ దేశంలో 20 నెలల పాలనలో పంచాయతీలకు నయాపైసా ఇయ్యని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమేనని

(మిగతా 2వ పేజీలో)






పాఠకులకు,
శ్రేయోభిలాషులకు
**వినాయక చవితి శుభాకాంక్షలు**
వినాయక చవితి సందర్భంగా
27-8-2025న పత్రిక
కార్యాలయానికి సెలవు.
కావున 28-8-2025
గురువారం సంచిక వెలువడదు.
పునర్దర్శనం శుక్రవారం


# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

### పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు





## గవర్నర్లకు విచక్షణాధికారం

### ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు

### ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్ట్26 : గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం

(మిగతా 2వ పేజీలో)

## యూరియా కోసం రైతులు ధర్నాలు చేస్తుంటే.. సిఎం, మంత్రులు ఎక్కడ?: కెటిఆర్



## రూ. 33 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేస్తాం: మంత్రి తుమ్మల



దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన నేతన్న పొదుపు, బీమా పథకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చేనేత జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పి మహేష్ బి గితే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..నేత కార్మికులకు గడిచిన పదేళ్ల కాలంగా ఉన్న బకాయిలను

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

బుధవారం,
ఆగస్టు 27 2025

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు



మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

## పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు




పాట్నా,ఆగస్ట్26 : బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# రూ. 33 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేస్తాం: మంత్రి తుమ్మల



ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలు జమ చేస్తున్నామని అన్నారు. రూ.33 కోట్లు చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టి మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు.వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు అందించామని అన్నారు. వస్త్ర పరిశ్రమలో ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారుచేయాలని రూ.450 ఒక్కో చీరపై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరల చొప్పున పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. చేనేత పవర్‌లూమ్ కార్మికులను ఆదుకోవాలనే ఉద్దేశంతో సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. విద్యపై సిఎం ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి కెకె మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ఆర్‌డిఓ వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ అధికారులు పాల్గొన్నారు.




# 4454 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు




రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ పూర్తయింది. మొత్తం 4,454 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించబోతున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. 880 మంది స్కూల్ అసిస్టెంట్లకు గ్రేడ్ 2 గెజిటెడ్ హెడ్‌మాస్టర్లుగా పదోన్నతులు కల్పించింది. అందులో మల్టీజోన్ 1లో 490 మంది, మల్టీజోన్ 2లో 390 మంది పదోన్నతులు పొందారు. 3,574 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు ఇవ్వగా, 811 మందికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇచ్చింది. అదేవిధంగా 2,763 మంది ఎస్‌జిటిలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పాఠశాల విద్యాశాఖ పదోన్నతులు కల్పించింది. షెడ్యూల్ ప్రకారం సకాలంలో పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు 15 రోజులలోగా పదోన్నతి పొందిన పోస్టులు చేరాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఖాళీల మేరకు కాలానుగుణంగా టీచర్ల అర్హతల మేరకు ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు అందుబాటులోకి రావడం కీలకంగా మారనుందని అన్నారు. ప్రస్తుతం విద్యాశాఖకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే మంత్రిగా ఉన్నారు. విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే తన లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలుమార్లు చెప్పారు. ఇతరులకు ఇస్తే శాఖను పట్టించుకుంటారో లేదో అనే సందేహంతో తన వద్దే ఉంచుకున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు లేకపోవడంతో పలు సమస్యలు నెలకొంటున్నాయి. ఈ క్రమంలో తాజాగా పదోన్నతులతో పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు అందుబాటులోకి రానున్నారు. ఉపాధ్యాయులకు షెడ్యూల్ ప్రకారం పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# యూరియా కోసం రైతులు ధర్నాలు చేస్తుంటే.. సిఎం, మంత్రులు ఎక్కడ?: కెటిఆర్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. యూరియా కోసం రైతులు ధర్నాలు చేస్తుంటే.. సిఎం, మంత్రులు ఎక్కడ? అని ప్రశ్నించారు. సమస్యలు ఇక్కడుంటే సిఎం, మంత్రులు ఉండేది ఢిల్లీ, బీహార్ లోనా? అని కెటిఆర్ నిలదీశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ పార్టీలకు ఓట్లు.. రాష్ట్ర ప్రజలకు పాట్లు అని ఎద్దేవా చేశారు. యూరియాను కాంగ్రెస్ ఎంపిలు తేలేరని బిజెపి ఎంపిలు అడగరు అని కెటిఆర్ చురకలంటించారు.

# భారత ఎగుమతులపై 50% సుంకాలు

ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్‌ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ట

డోర్ ఫ్రేం, హ్యాండ్ మెటల్ డి-టె-క్టర్లతో భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకే దర్శనానికి అనుమతి ఉంటుందన్నారు. భక్తులు విలువైన ఆభరణాలను, వస్తువులను తీసుకొని రాకూడదని తెలిపారు. ఉత్సవ కమిటీల ప్రతినిధులు అతిథులు, వీఐపీలను సాధ్యమైనంత వరకు ఉదయం నుంచి మధ్యాహ్నంలోపే వచ్చేలా ఆహ్వానించాలని కోరారు. ఉత్సవ కమిటీ- తరపున 100 మంది ప్రైవేట్ సెక్యూరిటీ- సిబ్బందిని తమకు అందించాలని పోలీసులు కోరారు. తమ సిబ్బందికి అదనంగా వారి సేవలను 3 షిఫ్టుల్లో వాడుకుంటామని, మొత్తం 100 మందిని తమకు అప్పగిస్తే వారికి పోలీసు అధికారులు అవసరం మేరకు వినియోగించుకుంటారని ఏసీపీ సంజయ్ కుమార్ తెలిపారు. ఖైరతాబాద్‌లో బుధవారం బడా గణేశ్ కొలువు దీరనున్నాడు. గణనాథుడిని చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ చుట్టుపక్కల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఖైరతాబాద్, షాదన్ కాలేజీ, నిరంకారి, ఓల్డ్ పీఎస్ సైఫాబాద్, మింట్‌కాంపౌండ్, నెక్లస్ రోటరీ వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఎక్కువ అని తెలిపారు. ఈ నేపథ్యంలో పది రోజులపాటు- వాహనాలు దారిమళ్లింపులు ఉంటాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు.

# ఈ నెల 29న కేబినెట్ సమావేశం

ఆమోదించనున్నారు. అనంతరం ఆ రిపోర్టును అసెంబ్లీ సమావేశాల తొలి రోజే సభలో ప్రవేశపెట్టనున్నారు. దీంతోపాటు బిసి రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీల ఖరారు, సర్పంచ్ ఎన్నికలు తదితర అంశాలపై చర్చించనున్నట్టుగా తెలిసింది. ఈ భేటీలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సిఎస్ రామకృష్ణా రావు పాల్గొనున్నారు.

### 30 నుంచి అసెంబ్లీ సమావేశాలు

రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈ నెల 30న ప్రారంభమం కానున్నాయి. అయితే ఈ నెల 29న జరగబోయే మంత్రివర్గ సమావేశంలో శాసనసభను ఎన్ని రోజులు నిర్వహించాలి ? అనేది చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పిసి ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను సభలో ప్రభుత్వం సభలో ప్రవేశపెడుతుంది. కాళేశ్వరం నివేదిక ఆధారంగా ఎవరెవరిపై చర్యలు తీసుకోవాలన్న అంశంపైనా చర్చ జరుగుతుంది. ఈ చర్చ సందర్భంగా పాలక, ప్రతిపక్షాల మధ్య తీవ్ర దుమారం చెలరేగే అవకాశం లేకపోలేదు. బిఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కె. చంద్రశేఖర్ రావు సభకు హాజరవుతారా? అనే చర్చ కూడా రాజకీయ పార్టీలు, విశ్లేషకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కెసిఆర్ సభకు హాజరైతే కాళేశ్వరంపై చాలా లోతుగా వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. కాళేశ్వరం నిర్మాణం వల్ల లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందుతున్నదని, కెసిఆర్ అభినవ భగరీధుడు అని బిఆర్ఎస్ నాయకులు పొగుడుతుండగా, మేడిగడ్డ కుంగుబాటు, కోట్లాది రూపాయల దుర్వినియోగం, అవినీతి జరిగిందని అధికార పార్టీ ఇప్పటికే ధ్వజమెత్తుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశం ఉంది.

# గవర్నర్లకు విచక్షణాధికారం

కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి

## తెలంగాణ సాంస్కృతిక సారధి కార్పొరేషన్ చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెల గద్దర్



హైదరాబాద్, ఆగస్టు 26: మహిళలు స్వశక్తిపై ఆధారపడి ఆర్థిక స్వావలంభనతో ముందుకు సాగాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కార్పొరేషన్ చైర్పర్సన్ గుమ్మడి వెన్నెల గద్దర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు పొరండ్ల శారద ప్రభాకర్ అధ్యక్షతన నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో జరిగిన మహిళలకు కుట్టు మిషన్ల పంపిణి కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. 3నెలల పాటు మహిళలకు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా కుట్టు మిషన్లతో పాటు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు. మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఆమె సూచించారు. మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే వారి కుటుంబం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు విద్యావంతులుగా మారి సమాజంలో భాగస్వాములు కావాలని, వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన మహిళా ప్రముఖులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పసలాది సబిత, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, గ్రేటర్ అధ్యక్షురాలు పోరండ్ల శారధ, వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ బర్రెంకల మధుసూదన్, తెలంగాణ పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటక రూపా సదాశివ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కత్తుల సుదర్శన్, గడ్డం జగన్నాథం, కమర్తపు మురళి, వనం దుశ్యంతల, ఒగ్గు చంద్రకళ, పులిపాటి సుకన్య, నోముల రాంప్రకాష్, గుత్తికొండ రమేష్, బూరం వీణ శంకర్, కడవేరు అర్చన, పేరాలు సుజాత, ఆడేపు శాంతి, ఆర్షణపల్లి రాధ, బోట్ల గీత, కడవేరు అరుణ, పున్న వాణిశ్రీ, పుట్ట సంధ్యారాణి, చుక్కాల రజనీ ప్రియ, కాచర్ల రాజ్ కుమార్, మదూరు శశికళ, దువ్వాసి ఆశ్విన్, తదితరులు పాల్గొన్నారు.



## మచ్చ చంద్రమౌళి గౌడ్ 56 జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 26( వాయిస్ టుడే): ఆలేరు నియోజకవర్గం పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి మచ్చ చంద్రమౌళి గౌడ్ 56 జయంతి సందర్భంగా వారి సతీమణి శ్రీమతి మచ్చ శ్రీదేవి కలిసి మచ్చ చంద్రమౌళి గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆ నిస్వార్ధ ప్రజా నాయకుడి దివ్య స్మృతికి ఘన నివాళులు అర్పించారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తన నిస్వార్థ జీవితాన్ని ప్రజా సంక్షేమం కోసం అంకితం చేసిన ప్రజా నాయకుడు మచ్చ చంద్రమౌళి గౌడ్ అని గుర్తుచేశారు. తన రాజకీయ జీవితం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, చీకటిమామిడి గ్రామ సర్పంచ్ గా ఎన్నో సేవలు అందించారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బీసీ సంఘం నాయకుడు హరిశంకర్ గౌడ్, అత్వెల్లి మల్లేశం గౌడ్, బాలప్ప, బండి శ్రీనివాస్ గౌడ్ పాటు తదితరులు పాల్గొన్నారు.



## నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు




కుత్బుల్లాపూర్, ఆగస్టు26(వాయిస్ టుడే) సూరారం లోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ పాల్గొని పూజ, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక ఆకర్షణగా పిల్లలు స్వయంగా గణేష్ మాస్కులు తయారు చేసి ధరించారు. అదేవిధంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ సందేశం ఇస్తూ అన్నారు: వినాయక చవితి పండుగ మన జీవితంలోని అడ్డంకులను జ్ఞానం, సహనం, సానుకూల దృక్పథంతో తొలగించుకోవాలని చేస్తుంది. మట్టి వినాయక విగ్రహాల వాడకం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుంది, నీటి కాలుష్యం తగ్గుతుంది. అందరూ మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని నా అభ్యర్థన. గణపతి బప్పా మన పిల్లలందరికీ జ్ఞానం, మంచి విలువలు, విజయాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. వేడుకల అనంతరం ప్రిన్సిపాల్ విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ప్రసాదం అందించి, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

## సుధా చింతపల్లికి డాక్టరేట్



హైదరాబాద్: ఆగస్టు 26 (వాయిస్ టూ డే) డాక్టర్ సుధా చింతపల్లి డాక్టరేట్ అందుకున్నారు. లక్ష్యసాధన ధ్యేయంగా నిరంతరం శ్రమ పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని డాక్టర్ సుధా సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్ లో డాక్టర్ డిగ్రీని పొందారు. ఆగస్టు 19న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో డాక్టర్ వి నారాయణ చేతుల మీదుగా అందుకున్నారు.చింతపల్లి మోహన్ రెడ్డి చిన్న కుమార్తె డాక్టర్ సుధా డిగ్రీ పట్టాలు అందుకోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ 84వ సదస్సు సందర్భంగా పట్టాను అందజేశారు.



## పేద ప్రజలపై భారంగా మారిన అధిక ఆస్తిపన్ను

### – ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 26(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కె.పి. వివేకానంద్ కుత్బుల్లాపూర్ మరియు గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లను కలుసుకుని, పేద ప్రజలపై అధిక ఆస్తిపన్ను రూపంలో ఆర్థిక భారాన్ని మోపవద్దని విజ్ఞప్తి చేశారు. జంట సర్కిళ్ల పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ వంటి బస్తీలు, స్లమ్ములు, 60 గజాల గృహవాసాలు ఉన్న పేదవారు నివసించే ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాల ఆస్తిపన్ను వసూళ్లు మరియు విధించిన పెనాల్టీలను రద్దు చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఎన్‌టిఆర్ నగర్ వంటి కాలనీల్లో ఇళ్లు చాలాకాలం క్రితమే నిర్మించబడ్డాయని, ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న వారు పేద ప్రజలని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి పేద ప్రజలపై అధిక ఆస్తిపన్ను మరియు పెనాల్టీల రూపంలో భారాన్ని మోపడం అన్యాయం అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుని వెంటనే తగిన చర్యలు తీసుకుని, అధిక ఆస్తిపన్ను మరియు పెనాల్టీలను మాఫీ చేయాలని డిప్యూటీ కమిషనర్‌లను ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా ఈ సమస్యపై న్యాయం జరిగేలా జీ.హెచ్.ఎం.సి కమిషనర్ కర్ణన్ ఫోన్ ద్వారా మాట్లాడి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు కొలుకుల జగన్, విజయ్ శేఖర్ గౌడ్, మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, మన్నే రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మన్నే బాలేష్, సత్తి రెడ్డి, సిద్ధికి, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఎన్‌టిఆర్ నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు..



## బాసర మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రానికి రూ.10లక్షల చెక్కు అందజేత

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జోగు రామన్నలతో కలిసి చదువుల తల్లి సరస్వతి అమ్మ వారు కొలువైన బాసరలో మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రానికి రూ.10లక్షల చెక్కు అందించారు. నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఈ సత్రాన్ని నెలకొల్పారు.మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వాన ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్, ప్రముఖులు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్ ,పిప్పర కృష్ణ, సిద్ధంవార్ వివేకానంద, మంద లింగన్న,కోర్వ శ్యామ్,తోట రాము,చిమ్మన్ పోశెట్టి, వెన్నెల అనిల్ తదితరులు మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లతో సమావేశమయ్యారు.ఆ తర్వాత ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు గంగుల కమలాకర్, మాజీ మంత్రి జోగు రామన్నలతో కలిసి రూ.10 లక్షల చెక్కును నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ చైర్మన్ రోళ్ల రమేష్ కు సంఘం ప్రముఖుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ రవిచంద్ర, కమలాకర్ లను శాలువాలతో సత్కరించారు.



## మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ గా మీసాల చంద్రయ్య ఏకగ్రీవ ఎన్నిక

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ గా మీసాల చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశానికి మాజీ మంత్రులు గంగుల కమలాకర్,జోగు రామన్న,సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్,రౌతు కనకయ్య,బండి పద్మక్క తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు ప్రముఖులు బొల్లం లక్ష్మణ్ పాల్గొన్నారు. అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ గా ఎన్నికైన మీసాల చంద్రయ్యకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.



## ఎంపీ వద్దిరాజు మట్టి గణపతుల బహుకరణ

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని పిలుపునిస్తూ వినాయక చవితి సందర్భంగా పలువురు ప్రముఖులకు మట్టి గణపతులను బహుకరించారు.ఎంపీ రవిచంద్ర మంగళవారం సాయంత్రం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,ఆయన అనుచరులు,తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన పలువురికి మట్టి వినాయకులను అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

## ఎంపీ వద్దిరాజు వినాయక చవితి శుభాకాంక్షలు



వినాయక చవితి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ సందర్భంగా మనమందరం పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతులను ప్రతిష్ఠించుకుని నవరాత్రోత్సవాలు పూజలు చేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.పాడిపంటలు,సుఖ శాంతులతో తెలంగాణ వర్ధిల్లాలని,సర్వ విఘ్నాలు తొలగిపోవాలని గణనాథుడిని ఎంపీ రవిచంద్ర ప్రార్థించారు.



## ఎస్ఎస్ఎస్ యువసేన, యూత్ కాంగ్రెస్ నాయకుడు, సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

నాచారం ఆగస్టు 25(వాయిస్ టుడే):నాచారంలోని శ్రీ మహాకాళి సహిత మహా కాలేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఎస్ఎస్ఎస్ యువసేన, యూత్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మట్టి గణపతులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. నియోజకవర్గం మొత్తం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతి పంపిణీ చేస్తున్నట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కు పాటుపడాలని, వినాయక చవితి వేడుకల సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి సూచించారు. యువసేన సభ్యులు రామకాంత్ లోకే, కిషోర్ రెడ్డి, విజయ్ కుమార్ సింగ్, మొహమ్మద్ జావీద్, సాయి ప్రసాద్, మహేష్ రెడ్డి, అలేటి శ్రీకాంత్, అక్షంత్, జ్యోషిత్ యాదవ్, సందీప్, జోని, సందీప్ కుమార్, రాహుల్, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మట్టి గణపతులనే పూజించాలి

### మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి

నాచారం ఆగస్టు25 (వాయిస్ టుడే): మట్టి గణపతి విగ్రహ ప్రతిమలను పూజించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు వినాయక చవితిని పురస్కరించుకుని తార్నాక చౌరస్తాలోని గణపతి దేవాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్తీక రెడ్డి మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీరన్న సంపత్ శ్రీనివాస్ చారి, చరణ్, బిక్షపతి ప్రమోద్ భూపాల్ రెడ్డి లడ్డు సాయి రాజ్ కుమార్ తిరుమల రాజు. మహిళా నాయకురాలు జ్యోతి, అనిత, అనూష సరోజ తదితరులున్నారు.



## పర్యావరణాన్ని కాపాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం ప్రకృతిని ప్రేమిద్దాం..

### జై గణేశ భక్తి సమితి రాష్ట్ర కార్యదర్శి అంగనీ బాలరాజు

హైదరాబాద్: ఆగస్టు 26బీ( వాయిస్ టూ డే) ఈ2ఓపెన్ సాఫ్ట్ వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో లో మట్టి గణపతులను సహఉద్యోగులకి జై గణేశ భక్తి సమితి రాష్ట్ర కార్యదర్శి అంగనీ బాలరాజు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంగనీ బాలరాజు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మట్టి గణనాథులని ప్రతిష్టించి పూజించాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారిమీ అవుతామని తెలియజేశారు. ఈ సందర్భంగా సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.



## మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్చెరులో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని.. పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. ప్రజలకు వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు.



## స్కాలర్షిప్ లు ప్రభుత్వం వేసే బిక్ష కాదు.. విద్యార్థుల హక్కు

### ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కళ్యాణి

సికింద్రాబాద్, ఆగస్టు 27 (వాయిస్ టుడే ప్రతినిధి): స్కాలర్షిప్లు ప్రభుత్వం వేసే బిక్ష కాదు, విద్యార్థుల హక్కు అని ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కళ్యాణి అన్నారు. బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు విద్యానగర్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ విద్యానగర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ కళ్యాణి పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8200 కోట్ల స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. స్కాలర్షిప్ లు విడుదల చేయని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యానగర్ శాఖ కన్వీనర్ సాయి తేజ, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్షిత, దివ్యలత, ఆకాష్, రాహుల్, అనిల్, కిషోర్, కార్యకర్తలు, రిషి, పవన్, గణేష్, నగేష్, గౌతమ్, సిద్దార్థ, కార్తీక్,నవీన్, సురేష్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు..

## శ్రావణి ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ



సికింద్రాబాద్, ఆగస్టు 26 (వాయిస్ టుడే ప్రతినిధి): వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం శ్రావణి ఎంటర్ప్రైజెస్ నిర్వహించింది. ఆగస్టు 27న వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని దేవాదాయ శాఖ సహకారంతో రాంనగర్గుండు లలిత నగర్లోని శ్రావణి ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వాహకురాలు పావని ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. భక్తులు గణనాథులను తీసుకొని వెళ్లి తమ ఇంటిలో కూర్చోబెట్టి భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గణనాథులను తీసుకున్న పలువురు శ్రావణి ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులను అభినందించారు.



## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్‌గా మంజులవాణిని నియామకం

నాచారం ఆగస్టు26(వాయిస్ టుడే):భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్ గా మంజులవాణిని నియమించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్. అనంతరం వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో బొల్లం చంద్రమౌళి, యోగేశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మొర నర్సింహా రెడ్డి, గంధమల్ల గోపి, వేణు గోపాల్, అరుణ కళావతి లావణ్య మరియు ఇతరులు పాల్గొన్నారు.



## పర్యావరణ స్పృహను పెంపొందించిన ఎకో-గణేశ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పర్యావరణ అనుకూల గణేశ విగ్రహ తయారీ కార్యక్రమాన్ని గీతం, హైదరాబాదులోని ఉమెన్ లీడర్స్ ఫోరం (డబ్ల్యూఎల్ఎఫ్) మంగళవారం నిర్వహించింది. కృత్రిమ రంగులు లేదా రసాయనాలు లేకుండా సహజ పదార్థాలతో విగ్రహాలను తయారుచేసి తమ పర్యావరణ స్పృహను చాటుకున్నారు. అందుకు అవసరమైన బంక మట్టి, విత్తనాలను వారు విద్యార్థులకు అందజేశారు. సాంప్రదాయ పూజ తరువాత, ఈ విగ్రహాలను నివాస ప్రాంగణాలు లేదా తోటలలో నిమజ్జనం చేసేలా రూపొందించారు. ఈ కాలుష్య రహిత అభ్యాసం, పర్యావరణాన్ని కూడా పెంపొందిస్తుంది. దీనికి సమాంతరంగా, రుద్రారంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కృతి, అన్వేషణ అనే గీతం విద్యార్థి విభాగాలు, పర్యావరణ హిత గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని చేపట్టాయి. రెండు కార్యక్రమాలలో వందేసి మంది చొప్పున విద్యార్థులు పాల్గొని, హరిత సందేశాన్ని మరింత వ్యాప్తి చేశారు. వినూత్న కార్యక్రమాన్ని సందేశాత్మకంగా చేపట్టిన విద్యార్థి బృందాల అధ్యక్షులు, సభ్యులను గీతం ఉన్నతాధికారులు ప్రశంసించారు.

## రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ సర్కిల్ నుండి గోనెమ్మ దేవాలయం వరకు చేపడుతున్న రహదారి విస్తరణ, సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఒక కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని పాత కాలనీలో నూతన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి ఏఈ శివకుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రుద్రారంలో మట్టి వినాయకుల పంపిణీ

### పర్యావరణ పరిరక్షణ, దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు రుద్రారం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) స్వయంసేవకులు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా,గ్రామంలోని రుద్రారం గణేష్ గడ్డ దేవస్థానం మరియు శివాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా, పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టి గణపతిని పూజించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా,ప్రతి వినాయక మండపంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాలను ఉంచాలని మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బలరాం, శివలింగం,ఆంజనేయులు,ఆదిత్య రెడ్డి,అరవింద్ గౌడ్,మనోజ్,సాయి యాదవ్,సాయి తేజ గౌడ్,చింటూ నరేందర్,శ్రీకాంత్ రెడ్డి,పండు,రంగ వంటి RSS స్వయంసేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు, దేశభక్తిని పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించారు.

## 1988,1989 SSC పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గోలి మల్లేష్ గుప్తా 54వ ఘనంగా జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చేరు పట్టణంలో 1988,1989 SSC విద్యార్థి గోలి మల్లేష్ గుప్తా 54వ జన్మదినం సందర్భంగా చిన్ననాటి మిత్రులైన బాయికాడి విజయ్ నేతృత్వంలో సుమారు 15 మంది కలిసి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరియు గూడెం మధుసూదన్ రెడ్డి ఇరువురు విచ్చేసి 88,89 %బాజ% విద్యార్థులు మరియు స్నేహితుల సమక్షంలో గజమాల వేసి శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఒకటే స్కూల్లో చదువుకొని చిన్న వయసులో నుండి కష్టసుఖాలలో పాలుపంచుకొని స్నేహని అలానే కొనసాగించు కుంటూ వ్యాపారాలలో, రాజకీయాలలో మరి ఉద్యోగాలలో ఎదిగి ఆర్థికంగా బాగున్నా కూడా స్నేహాన్ని మరొకపోవడం చాలా అదృష్టమని ఈ స్నేహాన్ని చిరుకాలంగా ఉండాలని అన్నారు, పరవశువుని ఆశీర్వాదంతో మీ చిన్ననాటి స్నేహితులు అందరూ ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానని



అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయికాడి విజయ్, రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ధనరాజ్ గౌడ్, యాదగిరి యాదవ్, సూర్య ప్రకాష్, ఎల్ఎల్ బి శ్రీరామ్, కృష్ణ బీడీఎల్, హనుమంత రాజ్, గుండమ్మల రాజ్, టప్ప సాగర్, భజేందర్ సింగ్, రాజయ్య బీడీఎల్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ గుప్తా, మురళీధర్ గుప్తా, భూషణ్ గుప్తా, మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ యాదవ్, కమ్మరి పవన్ చారి, మరియు చిన్ననాటి మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.






# కృష్ణా జిల్లాకు వంగవీటి పేరు పెట్టాలి

**- మనోభావాలను ప్రభుత్వం గుర్తించాలి**

**-చందు జనార్దన్ రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు**

విజయవాడ -ఆగష్టు 26 : కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ డి మాండ్ చేసారు. మంగళవారం విజయవాడ లో గాంధీనగర్ లో ప్రెస్ క్లబ్ లో రాష్ట్రకపు జేఏసీ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాకు వంగవీటి నామకరణం డి మాండ్ తో జరిగిన సమావేశానికి చందు జనార్దన్ అధ్యక్షత వహించారు. పేద బడుగు వర్గాల పెన్నిధి ఎస్ సి,ఎస్ టీ, బీసీ, మైనారిటీ వర్గాల నాయకులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి నామ కరణం కృష్ణా జిల్లాకు చేయాలని చందు జనార్దన్ తీర్మానం ప్రవేశ పెట్టగా సమావేశం ఏక గ్రీవం గా ఆ మోధించింది.రాష్ట్రంలోవివిధ జిల్లాలకు సంస్థల కు ఇప్పటికే మహెూన్నత వ్యక్తుల పెర్లు పెట్టారని వారిని గౌరవిస్తామని ఆహ్వానిస్తా మని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు కాపు లను పెద్దన్న పాత్ర పోషించమని అన్నారు. తద్వారా %ంఎ ర్% బీసీ మైనారిటీ వర్గాలతో కలిపి రాజ్యాధికారం తథ్యం అనిపిలుపు నిస్తే వారి ఆదేశాలతో కాపులు పెద్దన్న పాత్ర పోషించి కూటమి ప్రభుత్వాన్ని అధికారం లోకి తెచ్చారని చందు జనార్దన్ తెలిపారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం తేగా తద్వారా కేంద్రం లో అధికారం తెవడానికి కూటమి కారణం అయ్యిందని ఈ విజయం పెద్దన్న పాత్ర పోషించడం ద్వారానే సాధ్యం అయ్యిందని గుర్తు చేసారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, జనసేన అధినేత పెద్దలు పవన్ కళ్యాణ్ గారు, గౌరవ మంత్రి వర్యులు నారా లోకేష్ గారు లక్షలది వంగవీటి రంగా గారి అభిమానుల మ మనోభావాలను గౌరవించి కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగా గారి నామకరణం చెయ్యాలని రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు చందు జనార్దన్ కోరారు.ఆంధ్రప్రదేశ్ లో ప్రతి గ్రామంలో వంగవీటి రంగా గారి విగ్రహం ఉన్న పరిస్థితి నెలకొందని నేటి యువత రంగాగారి పట్ల అభిమానం పెంచుకొని గ్రామాల్లో ప్రతి బజార్ లో ఒక విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని అటువంటి నాయకుడ్ని గౌరవించు కోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని కోరారు. సూచించారు. జేఏసీ సమావేశం లో పాల్గొన్న ప్రతి నాయకులు కృష్ణ జిల్లాకి వంగవీటి మోహన రంగాగారి పేరు పెట్టాలని కోరారు.ఈ సమావేశం లో సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్,చెన్ను పాటి శ్రీనివాస్, మా ఆర్ట్స్ అధినేత లు చంటి, బాబీ, నీలిబండ్ల బాల, రాజనాల బొబ్జి,రామాయనపు సాంబయ్య,నీలిబండ్ల రాజు,నేరుసు కృష్ణాంజనేయులు, పోరుమామిళ్ళ ఈశ్వర్, చందు భావ నారాయణ,శశి భూషణ్, పెన్నేటి దామోదర్, గంటా సాయి వర ప్రసాద్,ఆకుల తిరుమల రావు, కామ్మేల రజిని, తన్నేరు శివశంకర్, నీలిబండ్ల రాజు,కటకం ధర్మారావు, కొప్పుల వెంకట్,కొక్కిరాల సంజీవ్, నరహరి,కేతినీదు భాస్కర్,మసా బత్తుల శ్రీనివాస్,కోటిపల్లి వెంకట సాయి ప్రసాద్,పెద్దిరెడ్డి అనిత, పెద్దిరెడ్డి రమణ,కంది నాయుడు, కాళ్లపాలెం బుజ్జి,ముళ్ళపూడి నాగేశ్వర రావు, రాంబాబు, లంక రాంబాబు తాసితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉన్నత లక్ష్యాల తో ముందుకు సాగాలి

**చిక్కడ్పల్లి సీఐ రాజు నాయక్**



సికింద్రాబాద్, ఆగస్టు 27 ( వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలని చిక్కడ్పల్లి సీఐ రాజు నాయక్ సూచించారు. మంగళవారం చిక్కడపల్లిలోని న్యూ ఎరా కళాశాల ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలో సంకల్ప్ దివాస్' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి ఐ రాజు నాయక్ హాజరై మాట్లాడారు. జీవితంలో ఆరేళ్లు కష్టపడి చదివితే, మిగతా 60 సంవత్సరాలు సుఖపడతారని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాంప్ వాక్ లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా న్యూ ఎరా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. శ్రావణ్ కుమార్ సీఐ రాజు నాయక్ ను సత్కరించారు.

## స్వదేశీ వస్తువులు కొనుగోలు చేద్దాం.. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రతిష్టపరచుదాం

**మట్టి విగ్రహాలను పూజిద్దాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం**

**మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్**



కూకట్‌పల్లి, ఆగష్టు 27(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్, మోతినగర్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ ద్వారా ఉచితంగా వినాయక మట్టి విగ్రహాలు మరియు స్వదేశీ జాగరణ మంచ్ కరపత్రాలను ప్రజలకు అందజేసిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"మట్టి గణపతిని పూజిద్దాం %-% పర్యావరణ పరిరక్షణ చేపడతామని, విదేశీ కంపెనీల వస్తువులను పరిత్యజించి, స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలని, ఇది మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఈ మేరకు ప్రపంచ ఆర్థిక రంగంలో భారతదేశాన్ని అగ్రస్థానానికి తీసుకెళ్లే శక్తి మన చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అలాగే, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల ఆలోచనలే స్వదేశీ ఆందోళనకు మూలమని, ప్రతి పౌరుడు దేశ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే క్రమంలో స్వదేశీ వస్తువుల వినియోగం ఎంతో అవసరమని తెలిపారు. వినాయక మండపాల స్థాపన హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేయాలన్న బాల గంగాధర్ తిలక్ ఆలోచనకు ప్రతిరూపమని ఆయన గుర్తుచేశారు. మండపాల వద్ద విద్యుత్ పోల్స్, శానిటైజేషన్, డ్రైనేజీ వంటి సమస్యలు రాకుండా హిందూ బంధువులంతా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇలాంటి సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించే హామీ కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ కూకట్‌పల్లి విభాగ్ ఇంచార్జ్ సందీప్ కుమార్, బీజేపీ నాయకులు భాస్కర్, సతీష్ చారి, శోభా రాజన్, శ్రీలత, వాసవి, వెంకటేష్, ఎలందర్ రెడ్డి, అనిల్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు లింగా, వెంకట్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## హమ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



కరీంనగర్,ఆగస్టు 26(వాయిస్ టుడే): హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో యోగా చేస్తున్నటువంటి వారికి మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు.ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసినటువంటి విగ్రహాలను నెలకొల్పి దాని నిమర్జనం చేసినప్పుడు కలిగే అనర్థాలను దృష్టిలో పెట్టుకొని మనందరం కూడా మట్టి గణపతిని పూజించాలని అని తెలిపారు. అలాగే రేపు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మా సంస్థ పక్షాన 200 మట్టి గణపతులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు దనపురి సాగర్ కోశాధికారి తిరుపతి సభ్యులు మనోజ్ కుమార్ ముందడ పాల్గొన్నారు.




## శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది

**శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, ఆగష్టు 27(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో రోడ్డు నెంబర్ 2 మరియు బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలలు, ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి మరియు సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంను కోరగా వారు వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా తగ్గుతున్న వరద ప్రవాహం

**14 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల**

**ప్రాజెక్టు నీటిమట్టం 586 అడుగులకు చేరుకుంది**


నాగార్జునసాగర్ ఆగస్టు 26 వాయిస్ టుడే ప్రతినిధి: శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో ప్రాజెక్టు 5 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్నారు,మంగళవారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో ప్రాజెక్టు 12 గేట్లు మూసి 14 గేట్లు ఐదు అడుగుల మేర తెలిసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,160,935,క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి దిగువకు ఔట్ ఫ్లో,160,935, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం,590,అడుగులు,ప్రస్తుతం 586.00 అడుగులుగా ఉంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 ,టీఎంసీలు,ప్రస్తుతం నీటి సామర్థ్యం, 300.3200,కలిగి ఉంది,ప్రాజెక్టు 14 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి107,520,క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.విడుదల అవుతుండగా, ప్రాజెక్ట్ కుడి కాలువ నుంచి 9387, క్యూసెక్కులు,ఎడమ కాలువ కాల్వ ద్వారా, 8807,క్యూసెక్కులు,ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 32,521వేల క్యూసెక్కులు,ఎస్ ఎల్ బీసీ ద్వారా 2400, క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.

## మున్నూరుకాపు ముద్దుబిడ్డ, న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**అధ్యక్షులు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ సిరికొండ సంజీవరావు, తెలంగాణ లాయర్స్ ఫోరం అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్**



హైదరాబాద్, ఆగష్టు 27(వాయిస్ టుడే): కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాది, మున్నూరుకాపు ముద్దుబిడ్డ తన్నీరు శ్రీకాంత్ పై అమానుషంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ మున్నూరుకాపు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ సిరికొండ సంజీవరావు, తెలంగాణ లాయర్స్ ఫోరం అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, సామాజిక న్యాయ, గ్రామీణాభివృద్ధి న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు, మేడ్చల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బర్మా చక్రపాణి డిమాండ్ చేశారు. ఒక కేసులో కోర్టు ఉత్తర్వులను అమలుపరిచే పనిలో భాగంగా వారెంట్ ఎగ్జిక్యూట్ చేయడానికి బేలిఫ్ తో వెళ్లిన శ్రీకాంత్ పై ప్రత్యర్థులు కర్రలతో దాడి చేసి తీవ్రంగా నిలిచారని, అతని ఎడమ చేతికి మల్టిపుల్ ఫ్రాక్చర్స్ అయిందని, కావున దాడి చేసిన దుండగలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## రోహింగ్యలను గోబ్యాక్ అనే బాధ్యత ఎవ్వరిది??

**సంకరజాతి వెధవలు ఎవ్వరు??ఖాభార్ధార్ జడల అంజయ్య**

**హెచ్చరించిన దళిత సంఘాలు**

కరీంనగర్,ఆగస్టు 26(వాయిస్ టుడే): బాంగ్లాదేశ్ నుండి వచ్చే రోహింగ్యాల ను అడ్డుకోవాల్సింది ఎవ్వరు? వారిని తిరిగి పంపే బాధ్యత ఎవ్వరిపై ఉంటుందో తెలుసుకొని మాట్లాడాలని మార్వాడి గో బ్యాక్ అంటే సంకరజాతి వెధవలనటంపై కరీంనగర్ దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.జడల అంజయ్య అనే వ్యక్తి తన పేస్ బుక్ లో రహింగ్యాలను గోబ్యాక్ అనండిరా సంకరజాతి వేదళ్ళారా అనటం పై స్పందించిన దళిత సంఘాల నాయకులు కరీంనగర్ దళిత సంఘం కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో దళిత సంఘాల సీనియర్ నాయకులు గసికంటి కుమార్,గండి గణేష్, కామారాపు అనిల్, శ్యామ్ పాల్గొని మాట్లాడుతూ ఎన్ టి పి సి కృష్ణనగర్ కాలనికి చెందిన జడల అంజయ్య రోహింగ్యలు గో బ్యాక్ అనండిరా సంకరజాతి వేదవల్లారా అన్న మాటలు వెంటనే వెనక్కితీసుకొని కరీంనగర్ కోర్టు చౌరస్తా లోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బహిరంగ క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్, గుజరాత్ ల నుండి వచ్చిన మార్వాడిలు హైదరాబాద్ ముండా బజార్ లో దళితులను కొట్టి తక్కువ కులం వాళ్ళు అంటూ తిట్టడం విషయంపై దళిత జాతి ప్రజలు తీవ్ర అసహనంతో ఉండటం, అలాగే తెలంగాణ రాష్ట్రంలో అనేక వ్యాపారాలు రాజస్థాన్,గుజరాత్ రాష్ట్ర ల నుండి వచ్చిన మార్వాడిలు వారు కైవసం చేసుకొని తెలంగాణ వ్యాపారులకు ఉపాధి లేకుండా చెయ్యటం,మార్వాడి ఖబార్ధార్ అంటూ పాటపడిన తెలంగాణ శ్యామ్ ను మార్వాడి నాయకుడు గౌ పుత్ర సేన తెలంగాణ అధ్యక్షుడు ఫోన్ ద్వారా తిట్టడం,మార్వాడిలు దాడులకు పాల్పడటాన్ని నిరసిస్తూ దళిత సంఘాలు ఉద్యమాలు చేపట్టాయన్నారు.తర్వాత మార్వాడీలు క్షమాపణ చెప్పడంతో కాస్త సద్ధుమనుగుతున్న సమయంలో దళితులను రెచ్చ గొట్టే విధంగా జడల అంజయ్య లాంటి కొందరు వ్యక్తులు నోటి దురుసుతో దళితులను ఉద్దేశించి రోహింగ్యలను గో బ్యాక్ అనండిరా సంకర జాతి వెధవల్లారా అంటూ తన సోషల్ మీడియా పేస్ బుక్ పోస్ట్ పెట్టటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహింగ్యలు బాంగ్లాదేశ్ నుండి భారత దేశం లోకి చొరబడకుండా,వారికి ఆశ్రమం కలిపించకుండా,వెనక్కి పంపే బాధ్యత ప్రభుత్వాలాది కాదా?అంటూ ప్రశ్నించారు.తమ జాతికి జరిగిన అవమానం పై ఉద్యమిస్తున్నా దళిత ప్రజలను ఉద్దేశపూర్వకంగా రహింగ్యలను గో బ్యాక్ అనండిరా సంకర జాతి వెధవళ్ళారా అంటే వింటూ ఊర్కునేది లేదని ఖబర్దార్ అని హెచ్చరించారు.ముక్కు భూమికి రాసి క్షమాపణ చెప్పకుంటే ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతామన్నారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సంజయన్నా మీ రుణం మరువలేం

## నూతన ఎస్సైని మర్యాదపూర్వక కలిసిన నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 26 : మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కి నూతనంగా విచ్చేసిన ఎస్సై రమాకాంత్‌ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిలోజిపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు సింగిరెడ్డి బాలమల్లు, బోయినపల్లి మీసేవ నిర్వాహకుడు ఆదిత్య తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 26: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు పిట్టల రమేష్ ను పరామర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం .కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర కార్యక్రమం నిర్వహించగా భారీగా జనం రావడం జరిగింది దీంతో కొంత తోపులాట జరుగగా బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు పిట్టల రమేష్ కాలు విరగగా కరీంనగర్ లోని ఓ ఆస్పత్రిలో కాలుకు ఆపరేషన్ చేసుకోగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆస్పత్రికి వెళ్లి రమేష్ ను పరామర్శించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి నాయకులు ఉన్నారు



## నూతన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 26 : మండల ఎస్సైగా రమాకాంత్ నూతన బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కోరేపు నరేష్, కాంగ్రెస్ మండల నాయకులు మహమ్మద్ హుస్సేన్ ఉన్నారు.



## కవ్వంపల్లిని పరామర్శించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్,ఆగస్టు 26(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. వారం రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగా కరీంనగర్ లోని వాల్మీకి నగర్ లోగల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేశం మృతికి గల కారణాల గురించి ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. రాజేశం కుటుంబ సభ్యులకు,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలోబండి సంజయ్ తో పాటు ఆ పార్టీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి,బీజేపీ పెద్దపల్లి జిల్లాశాఖ అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించారు.

## బోయినపల్లి మోడల్ స్కూల్ ఖాళీలు

### ప్రిన్సిపల్ రఘునాథ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 26: లితెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మరియు 6 వతరగతి నుండి 10 వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీ, బోయినపల్లిలో ఇంటర్మీడియట్ మరియు 6 నుండి పదవ తరగతి వరుకు గల ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ కొరకు నేరుగా స్కూల్లోనే దరఖాస్తు చేసుకొని ప్రవేశము పొందగలరని ప్రిన్సిపాల్ తెలిపారు .తేదీ 28/08/2025 నుండి 30/08/2025 వరకు స్పాట్ అడ్మిషన్లు జరిగును . 9 వ, 10 వ మరియు ఇంటర్ తరగతులలో ప్రవేశం కోరే అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి ఉందన్నారు. Physics wallah, Khan academy మరియు uncademi వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఐఐటీ, నీట్, క్లాట్ మరియు ఇతర పోటీపరీక్షలకు IFP Boards, ప్రొజెక్టర్ మరియు K yanల ద్వారా 6వ, 7వ,8వ,9వ, 10వ తరగతుల మరియు ఇంటర్ విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ క్లాస్సెస్ నిర్వహించబడు నని తెలిపారు.

## సైకిల్ గిఫ్ట్ తో ఉబ్బితబ్బిబ్బైన విద్యార్థులు

**భావోద్వేగంతో ఆనందభాష్పాలు రాల్చిన బూస అర్చన**

**నేను ఎంపీగా గెలవడానికి పిల్లలే కారణమని చెప్పిన బండి సంజయ్**

**ఓట్లేసింది పెద్దలే అయినా ఓటేయించింది మాత్రం పిల్లలే**

**సైకిళ్ల పంపిణీతో టెన్త్‌లో డ్రాపవుట్స్ రేట్ తగ్గుతోంది**

**త్వరలోనే 9వ తరగతి విద్యార్థులకూ సైకిళ్లను అందించాలని యోచిస్తున్నా**

**మానకొండూరులో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



మానకొండూర్,ఆగస్టు 26(వాయిస్ టుడే): "సంజయన్నా మాది నిరుపేద కుటుంబం. తండ్రి తాగుడకు బానిసైండు.అమ్మ కూలీ పనిచేస్తుంది. తినడానికే ఇబ్బంది పడుతున్నాం. అట్లాంటి మాకు ఇంత పెద్ద సైకిల్ గిఫ్ట్ ఇచ్చారు. ఏమిచ్చి మీ రుణం తీర్చుకోవాలి?" అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట మానకొండూరు నియోజకవర్గంలోని తాడికల్ గ్రామానికి చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థిని బూస అర్చన ఆనంద భాష్పాలు రాలుస్తూ చెప్పిన మాటలివి. మానకొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మోదీ గిఫ్ట్' పేరుతో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా "మోదీ గిఫ్ట్" పేరుతో బండి సంజయ్ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్చన సంతోషంతో తీవ్ర భావోద్వేగానికి గురై పై విధంగా స్పందించారు. అర్చన ఒక్కతే కాదు. టెన్త్ క్లాస్ చదువుతూ సైకిళ్లు అందుకున్న విద్యార్థుల ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మానకొండూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి తోపాటు జిల్లా అదనపు డీఈవో,ఏసీపీ,ఎమ్మార్వో,ఎంపీడీవో తోపాటు బీజేపీ జిల్లా కరీంనగర్, పెద్దపల్లి అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, సంజీవరెడ్డి, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "నాకు ఓట్లేసింది ఓటర్లే కానీ నాకు ఓటేయించింది మాత్రం పిల్లలే. ఓటేయించిన మీ కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా నిర్మల్ లోని ఓ ఊరిలో ఒక పిల్లవాడు సైకిల్ లేక స్కూల్ వెళ్లకుండా ఇంట్లోనే ఉంటే అతనిని పిచ్చివాడిగా ముద్రవేశారు. ఆ పిల్లవాడిని కదిలిస్తే సైకిల్ పై ఉన్న ఆకాంక్ష తెలిసింది.అట్లాగే పాదయాత్రలో పిల్లలు బడికి వెళ్లకుండా కాళ్లకు చెప్పుల్లేకుండా తిరుగుతూ పడ్డ బాధలను కళ్లారా చూసిన. పేద విద్యార్థుల కష్టాలు తీర్చేందుకు శక్తివంతన లేకుండా క్రుషి చేస్తా. అందులో భాగంగానే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నా.డ్రాపవుట్స్ తో స్కూళ్లలో డ్రాపవుట్స్ తగ్గిపోతోంది. త్వరలోనే 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయాలని యోచిస్తున్నా."అని తెలిపారు.

సైకిల్ పంపిణీ ఆలోచన ఎందుకొచ్చిందంటే "ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్న సమయంలో నిర్మల్ నియోజకవర్గంలోని ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిసిన.ఆ పక్కనే ఉన్న గుడిసెను చూసిన. అది కూలిపోయే గుడిసె.ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పించిండు. అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్. నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళ్లున్నాయి.నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు.అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారు. నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించా. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళుతున్నాడు.ఆ పిల్లవాడి ఆనందం చూశాక సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచనతో అది కార్యరూపం దాల్చింది" అని బండి సంజయ్ తెలిపారు.

**నేను పేద కుటుంబం నుండే వచ్చిన.. విద్యార్థుల కష్టాలు తెలుసు**

"ప్రజాసంగ్రామ యాత్రలో చాలా మంది పిల్లలకు చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్లడం చూసిన. దాదాపు 10 వేల మందికి చెప్పులు కొనిచ్చిన. పేదరికం ఎంత దారుణంగా ఉందో నాకు తెలుసు.కళ్లారా చూసిన. ఆ బాధలు అనుభవించిన. నేను కూడా పేద కుటుంబం నుండే వచ్చిన. శిశు మందిర్ స్కూలులో చదువుకున్నా. మా నాన్న టీచర్. కష్టపడి మమ్ముల్ని చదివించారు. ఇయాళ మిమ్ముల్ని చూసుకోవడానికి నరేంద్రమోదీ ఉన్నారు. కానీ ఆనాడు మమ్ముల్ని ఎవరూ పట్టించుకోలేదు. నాకు తెలుసు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారని. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్థోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ద్రుష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం.ఈ సైకిళ్ల పంపిణీ కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్,చొప్పదండి, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తయింది. ఈరోజు వేములవాడ, మానకొండూరు నియోజకవర్గాల్లో పంపిణీని ప్రారంభిస్తున్నం. సైకిళ్ల పంపిణీపై దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది. సైకిళ్లు అందుకున్న విద్యార్థులు చాలా సంతోషంగా ఉన్నారు. సమయానికి క్లాసులకు హాజరవుతున్నారు. డ్రాపవుట్స్ తగ్గుతోంది."అని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి మోదీ ప్రత్యేక క్రుషి"విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728?కోట్లు మాత్రమే కేటాయిస్తే ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650?కోట్ల రూపాయలు కేటాయించింది.మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8?లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి.భేటీ బచావో భేటీ పడావో,సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు."అని తెలిపారు.లక్ష్యాన్ని ఎంచుకోండి తల దించుకుని చదవండి."విద్యార్థులంతా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకోవాలి. దాని కోసం కష్టపడాలి.నేను కష్టపడి లక్ష్యాన్ని ఎంచుకున్నాను కాబట్టే 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నా.రెండు సార్లు ఎంపీగా,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన.ఇప్పుడు కేంద్రమంత్రిగా సేవలందిస్తున్నా. మీరంతా కష్టపడండి.తల్లిదండ్రులు మీకోసం పడుతున్న కష్టాలను గుర్తుంచుకోండి. తలదించుకుని చదవండి.తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి లూచేరుకోండి.పట్టుదల, క్రమశిక్షణ,లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి.దీనికి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ"అని చెప్పారు.ఎంపీగా ఉన్నంత కాలం సైకిళ్లను పంపిణీ చేస్తా"నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు,శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. ఓట్ల కోసం,పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదు.విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను ఇస్తున్నా. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తాం.ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు,నోట్ పుస్తకాలు,రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరుతున్నా."అని తెలిపారు.సైకిళ్ల పంపిణీ కార్యక్రమం అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మానకొండూరు ఈనాడు విలేకరి ఓదెలు నివాసానికి వెళ్లారు.ఇటీవల ఓదెలు తండ్రి కొండయ్య అనారోగ్యంతో మరణించారు.ఈ నేపథ్యంలో ఓదెలు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పిసిసి అధ్యక్షుడిపై బండి సంజయ్ చేసే ఆరోపణలన్నీ తొండి ఆరోపణలే

**కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం**

**సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



కరీంనగర్, ఆగస్టు26(వాయిస్ టుడే): పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పక్కదారి పట్టిస్తున్న కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ చేస్తున్న ఆరోపణలన్నీ తొండి ఆరోపణలే అని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.42 శాతం రిజర్వేషన్ లో మైనారిటీలకు పది శాతం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఓట్ చోరీ జరుగుతుందంటే ఓటు వేసిన అందరినీ అవమానపరచినట్టని తప్పుడు ప్రచారం చేస్తున్నారని దేవుళ్లపై వ్యాఖ్యలు చేయకున్నా చేసినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈ విధంగా సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారం చేయడం పక్క దారి పట్టించడం బండి సంజయ్ కుమార్ కు వెన్నతో పెట్టిన విద్య అని నరేందర్ రెడ్డి ఆరోపించారు.ఒక బీసీ నాయకుడు 45 సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడైన మహేష్ కుమార్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీని బిచ్చగాళ్ల పార్టీ అని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దిష్టి బొమ్మలు ఫ్లెక్సీలు కాలపెట్టడం మేము మొదలు పెడుతే మీరు తట్టుకోలేరని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికైనా బండి సంజయ్ కుమార్ 42 శాతం రిజర్వేషన్,ఓట్ చోరి ఈ రెండు అంశాలపై ప్రజలకు మీ వైఖరి స్పష్టం చేయాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎండి తాజ్, జీడి రమేష్,పెద్దిగారి తిరుపతి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అస్థాపురం రమేష్,శభాన మహమ్మద్, ఊరడి లత,యనమల మంజుల,కిరణ్ రెడ్డి,మాసుం ఖాన్,తోట అంజయ్య, కొట్టే ప్రభాకర్,మామిడి సత్యనారాయణ రెడ్డి,ఇమ్రాన్,హనీఫ్ పాల్గొన్నారు.



## ఫ్లెక్సీలు చింపిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీకి పిర్యాదు

కరీంనగర్, ఆగస్టు 26(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ఫ్లెక్సీలను బిజెపి పార్టీ నాయకులు కిరోసిన్ పోసి నిప్పు పెట్టి దహనం చేసిన విషయంపై పోలీస్ కమిషనర్ కు నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కరీంనగర్ గంగుల దిలీప్ కుమార్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జనహిత పాదయాత్ర సందర్భంగా కరీంనగర్ నగరంలో ఇందిరాగాంధీ చౌక్ లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు స్వాగతం తెలుపుతూ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ఫ్లెక్స్ స్వాగత ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేసిన వాటిని తేదీ 25 /8 /2025 రోజు సాయంత్రం బిజెపి పార్టీకి చెందిన నాయకులు అనగా మా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ఉన్న ఫ్లెక్సీని బిజెపి నాయకులు కిరోసిన్ పోసి నిప్పి పెట్టడం చేయడం జరిగింది. ఈ చర్యతో మా కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రతిష్టకు భంగం కలిగిందని తెలియజేస్తూ బిజెపి నాయకులు చేసిన చర్యలో భాగంగా ఉద్రిక్తతలు పరిస్థితులు ఏర్పడ్డాయి అని తెలియజేస్తూ సీపీకి తెలిపి,బిజెపి నాయకులపై చేసిన ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సీపీ గౌస్ ఆలం ను కోరారు.

# ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**- రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి**

**- పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి**



వరంగల్ ( వాయిస్ టుడే) ఆగస్టు 26: ఎంజీఎం ఆసుపత్రికు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓ పి జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైక్రియాటిక్, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చారు, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు.

సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఎక్కువ మంది రోగులు వస్తున్నందున దానికనుగుణంగా త్వరితంగా సేవలు అందేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని ఈ సందర్భంగా ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి కీ అవసరమయ్యే మందులు ఇతర సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగుల సౌకర్యార్థం ఫార్మసి వద్ద అదనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను కలెక్టర్ ఆమె పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని జనరల్ మెడిసిన్ విభాగ డాక్టర్లు అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం జి ఎం పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటుచేసి అన్ని విభాగాల వార్డ్ ల వద్ద ప్రదర్శించాలని అన్నారు. అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించి వైద్యానికి చికిత్సకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

డాక్టర్లు, సిబ్బంది అందరూ ఎఫ్ ఆర్ సి ద్వారానే హాజరు ఖచ్చితంగా వేయాలని అన్నారు. సమయపాలన పాటిస్తూ రోగులకు మానవతా దృక్పథంతో, అంకితభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా సమష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. డెంగ్యూ, సీజనల్, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు.

ఓ పి లో ఎక్కువమంది పేషంట్లు వస్తున్నందున వారిని త్వరితంగా వైద్య సేవలు అందించేందుకు వైద్యుల సంఖ్య పెంచడం లేదా షిఫ్టుల వారిగా డాక్టర్లను ఏర్పాటు చేయాలని పర్యవేక్షకులకు సూచించారు. ప్రతిరోజు ఆసుపత్రిలోని అన్ని విభాగాల వైద్య సేవల నివేదిక విధిగా పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో అన్ని విభాగాల వద్ద ఏర్పాటుచేసిన 20 ఫిర్యాదుల పెట్టె (Complaint box) లలో పేషేంట్లు వేసిన ఫిర్యాదులను డాక్టర్ల సమక్షంలో తెరచి ఆయా సమస్యలు లేకుండా చూడాలని, డబ్బులు అడిగిన సెక్యూరిటీ గార్డు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, నర్సుల సేవలపై వచ్చిన ఫిర్యాదులను హెడ్ నర్స్ చే చదివించి సంబంధిత పై తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం ఆసుపత్రిలోని వర్క్ షాప్ ప్రాంతంలో ప్రైవేట్ దుకాణాల వెండింగ్ జోన్ ఏర్పాటుకు కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. క్యాజువాలిటీకు అత్యవసరంగా పేషెంట్లకు తీసుకురావడానికి, తిరిగి వెళ్ళుటకు ఒకే దారి ఉన్నందున ప్రత్యామ్నాయంగా క్యాజువాలిటీ ముందు భాగంలో దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.వర్షాల వల్ల క్యాజువాలిటీకు వచ్చే రహదారిపై గుంతలను పరిశీలించిన కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి తక్షణమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్కింగ్ జోన్ కు కూడా ప్రతిపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, ఆర్ ఎం ఓ లు అశ్విన్ కుమార్, శశి కుమార్, వసంత్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైనది మట్టి వినాయక ప్రతిమ

### - ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత



వరంగల్, (వాయిస్ టుడే) ఆగష్టు 26 : పవిత్రమైనది మట్టి వినాయక ప్రతిమ అని, మట్టి గణపతిని పూజిస్తే ప్రకృతి దేవుని దీవెనలు పుష్కలంగా ఉంటాయని వరంగల్ ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత అన్నారు. శ్రీ వెంగమాంబ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బట్టల బజారులోని బాలానగర శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని సిఐ సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు దోహద పడాలని సూచించారు. ప్రతీ నెల పౌర్ణమి వేళ అన్నప్రసాద వితరణ చేస్తూ అన్నార్తుల ఆకలి తీర్చడమే కాకుండా పర్యావరణ హిత మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేసిన వెంగమాంబ సేవాసమితి నిర్వాహకులను సీఐ సుజాత అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు దివ్వెల పూర్ణచందర్, అంబికా దర్బార్ బత్తి డిస్ట్రిబ్యూటర్ యాద శ్రీనివాస్, సభ్యులు శాంతి ప్రియ, పద్మ, పృధ్వీ కృష్ణ, జ్యోతి, అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## యోగాలో మేటి న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ పాఠశాల

వరంగల్ ( వాయిస్ టుడే) ఆగష్టు 26 : కరీమాబాద్ ప్రాంతంలోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయి యోగా పోటీలలో పాల్గొని రజత పతకాలను గెలుచుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ, హనుమకొండ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి 2025-2026 యోగాసన పోటీలు హనుమకొండలో జరిగినయని తెలిపారు. ఇందులో అనేక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాల నుండి అండర్ 18 బాలికల విభాగంలో పదవ తరగతి విద్యార్థిని టీ వైష్ణవి జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి అలాగే అండర్ 18 బాలుర విభాగంలో 9వ తరగతి విద్యార్థి జీ పవన్ కుమార్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారన్నారనీ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ యోగా మెడిటేషన్ లాంటి అంశాలు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ రవితేజ. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు వారు తెలిపారు.

# పాడిపరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తాం

### తెలంగాణ డెయిరీ సూపరిటెండెంట్ దేవేందర్



తొర్రూరు, ఆగస్ట్ 26 వాయిస్ టుడే : పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలంగాణ డెయిరీ సూపరిటెండెంట్ దేవేందర్ తెలిపారు. మంగళవారం మండల శివారులోని తొర్రూరు విజయ పాలశీతలీకరణ కేంద్రంను తెలంగాణ డెయిరీ రాష్ట్ర అధికారులు సందర్శించారు. పాల సేకరణ, విక్రయాలు, పాడి రైతుల అభివృద్ధి తదితర అంశాలపై తొర్రూరు డెయిరీ చైర్మన్ రాసాల సమ్మయ్యను అడిగి తెలుసుకున్నారు. పాలశీతలీకరణ కేంద్రంలో భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. తొర్రూరులో విజయ డెయిరీ పార్లర్ మంజూరు చేస్తున్నట్లు తెలంగాణ డెయిరీ సూపరిటెండెంట్ దేవేందర్ తెలిపారు. తొర్రూరు పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విశ్రాంత అదనపు కలెక్టర్ సుబ్బారావు, వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ కే శ్రావణ్ కుమార్ లతో కలిసి సూపరిటెండెంట్ దేవేందర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. పాడి రైతుల ఆదాయం పెంచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. పాడి పశువుల కొనుగోలు, బల్క్ మిల్క్ చిల్లింగ్ కేంద్రాలతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలు, డైరీ పార్లర్లు కల్పించేందుకు విజయ డైరీ చేయూత అందిస్తుందన్నారు. పాల ఉత్పత్తి పెంచేందుకు సంఘాలు కృషి చేయాలని కోరారు. గేదె పాల సేకరణ ధరను రూ.3 పెంచుతున్నామని, ప్రతినెల మొదటి వారంలో బిల్లులు చెల్లించేలా కృషి చేస్తామని తెలిపారు. విజయ డెయిరీ డిడి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో నూతన పాలశీతలీకరణ కేంద్రాల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన, పాడి పశువులకు నాణ్యమైన దాణా ఉత్పత్తికి ప్రతిష్టమైన కార్యచరణ చేపడుతున్నామన్నారు. విజయ డెయిరీ ఆధ్వర్యంలో మరిన్ని పార్లర్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. విజయ డైరీ పై ప్రజలకు నమ్మకం ఉందని, దాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టి యూసీ రాష్ట్ర అధ్యక్షులు పోరిక అశోక్ కుమార్, పాలకేంద్రం ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, తొర్రూరు, మహబూబాబాద్ పాలకేంద్రం మేనేజరులు సురేష్, బారి వెంకటనారాయణ, ప్రతినిధులు చంద్రమౌళి, సతీష్ లు పాల్గొన్నారు.



## మాజీ మేయర్ బిజెపి నేత వై. సునీల్ రావు పర్యావరణహిత గణనాథుల పంపిణీ

కరీంనగర్,ఆగస్టు 26(వాయిస్ టుడే): స్థానిక మాజీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మాజీ మేయర్, బీజేపీ నాయకుడు వై. సునీల్ రావు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ"ప్రతి కుటుంబం పర్యావరణహిత మట్టి గణనాథులను ప్రతిష్టించాలి.పండుగ ఉత్సాహం ఎంత ముఖ్యమో,పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమైనది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటి వనరులను కలుషితం చేసి జీవవైవిధ్యానికి నష్టం కలిగిస్తాయి. భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించాలంటే మట్టి వినాయకాలనే ఉపయోగించాలి" అని సూచించారు.అలాగే గణేశ్ నిమజ్జన సమయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని,శాంతి భద్రతలను కాపాడుకోవడంలో ప్రజలందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతులు పాట్లు పడుతుంటే నాయకులు టూర్లు తిరగడం సిగ్గుచేటు

### వెంటనే సరిపడా యూరియా అందించాలని డిమాండ్

సైదాపూర్ :(వాయిస్ టుడే ) వర్షాకాలంలో పంటలకు సరిపడా యూరియా అందక రైతులు ఇబ్బందులు పడుతుంటే సైదాపూర్ మార్కెట్ కమిటీ మరియు పీఏసిఎస్ పాలకవర్గాలు టూర్ల పేరిట ఇతర రాష్ట్రాల్లో తిరుగుతూ రైతులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రైతులకు సరిపడా యూరియా అందించేందుకు కృషి చేయాలని సూచించారు. లేదంటే మండలంలోని రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



## వినాయక విగ్రహ ప్రతిమలను పంపిణీ చేసిన సొల్లు అజయ్ వర్మ

మానకొండూర్,ఆగస్టు 26(వాయిస్ టుడే):మండల కేంద్రంలో వినాయక ప్రతిమలను బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను హిందూ బంధువులు అందరూ మరింత ఘనంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో, పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.హిందూ ప్రజల ప్రథమ ఆరాధ్య దైవమైన శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి వేడుకల ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తూ, హిందువులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.




## మట్టి వినాయకులను పూజిద్దాం..

### - వీధుల్లో కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ

వరంగల్ ( వాయిస్ టుడే) ఆగష్టు 26 : దేశంలో అతిపెద్ద పండగ అయినటువంటి వినాయక చవితిని పురస్కరించుకొని కివి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మట్టి ప్రతిమలను పూజిద్దాం అంటూ ఇంటి వద్దనే తామే స్వయంగా తయారు చేసుకొచ్చునటువంటి విగ్రహాలతో ఎస్ ఆర్ ఆర్ తోట కరీమాబాద్ పురవీధుల గుండా విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీ నీ పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వలన జల వనరులు, కాలుష్యానికి గురి అవుతాయని, అందుచేత కృత్తిమ రంగులు రసనాలతో చేసిన విగ్రహల ను మా నివేసి, మట్టితో తయారుచేసిన విగ్రహాలను పూజించాలని,దాని వలన ప్రకృతికి హాని జరగదని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు మట్టి విగ్రహాల యొక్క ఆవశ్యకతను వివరిస్తూ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ గణపతి వేషధారణలో ఉన్నటువంటి విద్యార్థిని అయ్యవార్లతో రిక్షా బండి పై ఊరేగిస్తూ ర్యాలీ నీ నిర్వహించరు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి పాఠశాల డైరెక్టర్ దాసిరజని ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.